# పోలీసుల్లో నూతనోత్సాహం.. క్రీడల కోలాహలం

- ఘనంగా ప్రారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్
- ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి
- 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారుల భాగస్వామ్యం



11

DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం 19-02-2026

# కథ వెనుక కథ



## కీసర కేంద్రంగా అక్రమార్కుల భరి తెగింపు

## ప్రభుత్వ భూమిలో భారీ షెడ్డు నిర్మాణం




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూముకుంట గ్రామంలో కథ కిచెన్ హోటల్ వెనకాల కథ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం... ప్రభుత్వ భూమిని ఆక్రమించి నాలను సైతం కబ్జా చేసి భారీ ఎత్తున షెడ్డు అక్రమ నిర్మాణం జరుగుతుంది. గతంలో నాలుగు నెలల క్రితం ఇదే షెడ్డు నాలాను ఆక్రమించిందని కూల్చి వేయడం జరిగింది. అయితే అక్రమార్కులు కొందరు అధికారులను, కొందరు స్థానిక నాయకులను తమ గుప్పెట్లో పెట్టుకొని అక్రమ నిర్మాణాలకు మళ్లీ ఆద్యం పోశారు. పోయిన చోటే రాబట్టుకోవాలని నానుడి సామెతను బాగా గుర్తు పెట్టుకున్నారు కాబోలు కూల్చినచోటనే మరల నిర్మాణాలు చేపట్టారు. అది ప్రభుత్వ భూమి అని తెలుసు అలానే కబ్జా చేశారని తెలుసు అయినా ఆ శాఖ అధికారులు అక్రమార్కుల పంచన చేరి అక్రమ కట్టడాలకు తమ వంతు సహకారం అందిస్తూరని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఎలా నిర్మాణాలు జరిపితే సమస్యలు తలెత్తవో వారికి చెప్తూ శరవేగంగా పూర్తి చేయడంలో భాగస్వాములు అవుతున్నారని విమర్శలు వస్తున్నాయి.

2

- అధికారుల కళ్లముందే అక్రమాల జోరు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- చేతులు మారిన లక్షల రూపాయలు
- నాలా కబ్జా చేశారని నాలుగు నెలల క్రితమే కూల్చారు.
- అధికారులు అండదం డలతో కూల్చిన చోటే మళ్లీ నిర్మాణాలు
- టౌన్ ప్లానింగ్ అధికారి పైనే అనుమానాలన్నీ
- పక్క ప్లాన్ తో ఇటుక పడగానే పెయింట్... వేగంగా పనుల పూర్తికి సన్నద్ధం








డిడి9 వార్త,స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం, హైదరాబాద్

## భద్రాచలంలో భారీగా పశువుల పట్టివేత



8

- కత్తులతో బెదిరించి మూడు తులాల బంగారం లూటీ.
- నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై చర్యలు ఎక్కడ?



10

## నేటి నుండి రంజాన్ ఉపవాసాలు..


మహమ్మద్ సర్వర్ అహ్మద్..

- తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,...

## రోడ్డు పై మురుగు-కంపు కొడుతున్న దారి

- పట్టించుకోని యంత్రాంగం
- క్లియర్ చేయాలనీ చెప్పిన పెడ చేవిన పెడుతున్న యాజమాన్యం

8






# కథ వెనుక కథ

## ప్రభుత్వ భూమిలో భారీ షెడ్డు నిర్మాణం

- కీసర కేంద్రంగా అక్రమార్కుల భరి తెగింపు
- అధికారుల కళ్లముందే అక్రమాల జోరు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- చేతులు మారిన లక్షల రూపాయలు
- నాలా కబ్జా చేశారని నాలుగు నెలల క్రితమే కూల్చారు.
- అధికారులు అండదం డలతో కూల్చిన చోటే మళ్లీ నిర్మాణాలు
- టౌన్ ప్లానింగ్ అధికారి పైనే అనుమానాలన్నీ
- పక్క ప్లాన్ తో ఇటుక పడగానే పెయింట్... వేగంగా పనుల పూర్తికి సన్నద్ధం

నిద్రపోయె వాడినైనా లేపొచ్చు కాని నిద్రను నటించేవాడిని లేపడం చాలా కష్టమంటారు పెద్దలు ఈరోజు అదే నిజం అనిపించేలా ఉంది మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్-1 టౌన్ ప్లానింగ్ అధికారులను చూస్తుంటే, నాలుగు నెలల క్రితమే నాలాని కబ్జా చేశారని,నిర్మించిన షెడ్డును కూల్చేసిన విషయం అందరికీ తెలిసిందే, అంతేకాదు అప్పుడు కూల్చినది కూడా ఇప్పుడు టౌన్ ప్లానింగ్ అధికారి ఆధ్వర్యంలోనే ఒకసారి కూల్చేసిన తర్వాత మరల నిర్మాణాలు చేపట్టాలంటే దానికి ఖచ్చితంగా అవినీతి అధికారుల అండదండలు పెద్ద ఎత్తున ఉంటేనే జరుగుతుంది అనేది జగమెరిగిన సత్యం, మేడ్చల్—మల్కాజ్‌గిరి జిల్లాలోని షామీర్పేట మండలం కీసర సర్కిల్-1 పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. అధికార యంత్రాంగం కళ్లముందే ప్రభుత్వ భూమిలో నాలాను ఆక్రమించి భారీ షెడ్ నిర్మాణాలు జరుగుతుండడం విశేషం. మేడ్చల్ మల్కాజ్గిరి, తూముకుంట కథ కిచెన్ హోటల్ వెనకాల ప్రభుత్వ భూములు ఆక్రమించి నాలాలోనే భారీ షెడ్ నిర్మాణం జరుగుతుంది.నాలుగు నెలల క్రితమే నిర్మాణాలు చేపట్టిన ఈ షెడ్డును ఇప్పటి టౌన్ ప్లానింగ్ అధికారి ఆధ్వర్యంలోనే కూల్చివేయడం జరిగింది. కూల్చివేసిన తర్వాత అతి తక్కువ వ్యవధిలోనే మరల నిర్మాణాలు చేపట్టడం వెనకాల భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారాయని ఆరోపణలు గట్టిగా వినిపించడం విశేషం.దాదాపు సగం వరకు పూర్తి చేసిన ఏ ఒక్క అధికారి కూడా వీరి పై చర్యలు తీసుకోకపోవడం తో ఆరోపణలకు బలం చేకూరింది. అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో పనులు శర వేగంగా జరుగుతున్నాయనే విమర్శలు బహిరంగంగానే వినపడుతుండడం గమనార్హం. అంతేకాదు సదరు టౌన్ ప్లానింగ్ అధికారులే త్వరితి గతిలో షెడ్డును పూర్తి చేసేందుకు సూత్రధారులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినపడుతున్నాయి. అందుకే నిర్మాణాలు జరుగుతుండగా ఇటుక పేర్చిన వెంటనే పెయింట్ వెయ్యాలని పెయింట్ వేసిన తర్వాత నిర్మాణాన్ని అడ్డుకొనడం సులభం కాదని ఉద్దేశంతో నిర్మాణాలను చాలా వేగంగా జరిపిస్తున్నారనీ ప్రాంత వాసులు చెబుతున్నారు.స్థానిక రాజకీయ నాయకుల అండదండలు కూడా బాగానే ఉండడంతో అక్రమార్కుల అడ్డదారి పనులకు అడ్డే లేకుండా పోయింది అని విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి గత ల రోజులుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేయకపోవడం ఈ ప్రాంత వాసులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది.అసలే ప్రధాన రహదారి నిత్యం అధికారులు ప్రయాణం చేసే ప్రాంతం అధికారుల పర్యవేక్షణ ఎక్కువగా ఉన్న ప్రాంతం కూడా కానీ నిర్మాణాలు జరగడం ఏ ఒక్క మునిసిపల్ అధికారి దృష్టికి రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.ఈ కారణంగానే ఇన్ని రోజులు నిర్మాణాలు శర వేగంగా జరుగుతున్నాయా? అనే ప్రశ్నలు పుట్టుకొచ్చేపరిస్థితి ఏర్పడింది.

సంబంధిత డిప్యూటీ కమిషనర్ ప్రభుత్వ భూమి ఆక్రమణ పై సమగ్ర విచారణ జరపకపోతే నాలా ఆక్రమణ,ప్రభుత్వ భూమి కబ్జా అవినీతి మరక అంటుకునే పరిస్థితి లేకపోలేదు.ఇప్పటికైనా గతంలో కూల్చివేసిన చోటనే నిర్మాణాలు జరుపుతున్నారు కనుక అప్పటి టౌన్ ప్లానింగ్ అధికారే ఇప్పుడు ఉన్నారు కాబట్టి ఆయన ఆధ్వర్యంలోనే కూల్చివేత జరిగింది ఆక్రమణ ప్రాంతంగా పరిగణించ బడడం వలనే ఒకసారి కూల్చి వేయడం జరిగింది కనుక సదరు సంబంధిత అధికారులు ఈ విషయం పై మీనామేసాలు లెక్క పెట్టకుండా అప్పటి నోటీస్ లే ఇప్పుడు వర్తిస్తాయని సదరు అధికారులు చిత్తశుద్ధితో వెంటనే నిర్మాణాలు ఆపి మరలా కూల్చివేయాలని మేధావులు డిమాండ్ చేస్తున్నారు ఈ విషయం పై మల్కాజ్ గిరి కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి స్పందించాలి అని ముక్త కంఠంతో కోరుతున్నారు






# మాది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం మంత్రి సీతక్క

- **జీవో నెం.317 తో నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేస్తున్నాం**
- **పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన మంత్రి సీతక్క**
- **మంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పంచాయతీ కార్యదర్శులు**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

సచివాలయంలో పంచాయతీ సెక్రటరీస్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీను పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క బుధవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులను అభినందించిన మంత్రి, గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు. జీవో నెం.317 కారణంగా స్థానికత కోల్పోయి దూర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న 223 మంది పంచాయతీ కార్యదర్శులకు రెండు సంవత్సరాల పాటు అంతర్ జిల్లా డిప్యూటేషన్‌పై నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. జీవో ప్రతులను మంత్రి సీతక్క చేతుల మీదుగా స్వీకరించిన కార్యదర్శులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఉద్యోగులకు అనుకూలమైన ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తోందని, అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించి అంతర్ జిల్లా డిప్యూటేషన్లకు అనుమతి ఇచ్చామని తెలిపారు. ఈ నిర్ణయంతో 223 మంది పంచాయతీ కార్యదర్శులకు గణనీయమైన ఊరట లభించిందన్నారు. మిగిలిన సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం సానుకూలంగా ఉందని, అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. జీవో నెం.317 వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేస్తూ అంతర్ జిల్లా డిప్యూటేషన్లకు అనుమతులు మంజూరు చేసినందుకు మంత్రి సీతక్కకు కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క కృషి వల్లే జీవో నెం. 317లో ఉన్న లోపాలను సరిదిద్దే దిశగా పంచాయతీ రాజ్ శాఖ ముందంజలో నిలిచిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ఏ అధ్యక్షుడు పి. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీనివాస్, ట్రెజరర్ జె. పాండరినాథ్, ఉపాధ్యక్షుడు సి. నాగేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరి బి. సురేష్‌గౌడ్, ఈసీ సభ్యులు ఎం. కవితా దేవి, ఆర్. వేణు తదితరులు డైరి ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్,హనుమాన్ నగర్ పట్టణ అధ్యక్షులుగ కోలుగురి సాయి (చింటు)

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 19:**

రామగుండం నియోజకవర్గం హనుమాన్ నగర్ పట్టణ అధ్యక్షులుగ కోలుగురి సాయి(చింటు )ని నియమిస్తూ మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి ఆర్ ఎస్, అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు, కోలుగురి సాయి (చింటు ) స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులకి ధీటుగ పోరాడిన వ్యక్తి 666ఓట్లతో రెండో స్థానంలో నిలిచిన చింటు కి హనుమాన్ నగర్ పట్టణ అధ్యక్షులుగ ఇవ్వడం పై పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేసారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమల్లో చురుకుగా పాల్గొని పార్టీని బలోపేతం చేయాలనీ ప్రజల్లోకి పార్టీ ఆశయాలను ముందుకు తీసుకు పోవాలని కోరారు కోలుగురి సాయి (చింటు )మాట్లాడుతూ ఇట్టి నా నియామకానికి కృషి చేసిన నాయకులకి కార్యకర్తలకి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు దళారుల ఉచ్చులో పడొద్దు

- **ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**
- **ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో మధ్యవర్తుల ప్రమేయాన్ని ఎంతమాత్రం సహించేది లేదని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెగేసి చెప్పారు.**

**అశ్వారావుపేట:ఫిబ్రవరి 18(డిడి 9వార్త)**



బుధవారం గండుగులపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో దమ్మపేట మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం నేరుగా అర్హులకే చేరాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని నొక్కి చెప్పారు. పథకాల మంజూరు పేరుతో ఎవరైనా మధ్యవర్తులు ఆశ చూపిస్తే వారిని నమ్మవద్దని, లబ్ధిదారులు నేరుగా సంబంధిత అధికారులనే సంప్రదించాలని ఎమ్మెల్యే ఆదినారాయణ స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ, దమ్మపేట మండలంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందేలా తాను నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెటింగ్ చైర్మన్ వాసం రాణి, దమ్మపేట ఎమ్మార్వో రామ్ నరేష్, ఆర్ ఐ లు సోయం బిక్షమయ్య, వంక వీరస్వామి, జూనియర్ అసిస్టెంట్ ఆలీ, జలీల్ పాష, కాంగ్రెస్ మండల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# నాటు సారా పట్టివేత

**మహాదేవపూర్ ఫిబ్రవరి 18 ( డిడి 9 వార్త )**

నాటు సారా ను అరికట్టెందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. పలు గ్రామాల్లో నాటు సారా అమ్మకం దారుల వివరాలు సేకరించి వారిపై పక్కా నిఘా ఉంచుతున్నారు. ఈ క్రమంలోనే మహాదేవపూర్ గ్రామానికి చెందిన ఒకరు నాటుసారా ( గుడుంబా ) విక్రయిస్తున్నడనే సమాచారం తో అతని వద్ద నుండి 10 లీటర్ల నాటుసారా (గుడుంబా )ను స్వాధీనం చేసుకున్నారు. అతని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

# ఖని కోర్ట్ ఎదుట న్యాయవాదుల నిరసన

- **5 వ రోజుకు చేరిన న్యాయవాదుల విధుల బహిష్కరణ.**
- **సీఐ 'ఇంద్ర'కు వ్యతిరేకంగా నినాదాలు.**

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 19:**



ఈ నెల 10 న గోదావరిఖని న్యాయవాది తిలక్ పై దాడి చేసి ,న్యాయవాదులను దూషించిన సీఐ ఇంద్రసేన రెడ్డి ,గన్ మెన్ ప్రవీణ్ ల పై పోలీస్ ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఖని మున్సిఫ్ కోర్ట్ ఎదుట బుధవారం న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు తౌటం సతీష్,సిరిగా సంజయ్ కుమార్ ,మాజీ అధ్యక్షురాలు చందాల శైలజ మాట్లాడుతూ....న్యాయవాదుల పై సీఐ వైఖరి దారుణమని, న్యాయవాదులను దూషించిన సీఐ,దాడిచేసిన గన్ మెన్ లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో న్యాయవాదుల పై సీఐ ఇంద్రసేనా రెడ్డి అనేకమార్లు ఇదే ఒరవడి కొనసాగించిన పోలీసు ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. సిఐ వైఖరి పై ఇటీవల రామగుండం సీపీకి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదులు వినతిపత్రం సమర్పించిన ఎలాంటి చర్య ఇంతవరకు తీసుకోలేదని వారు వాపోయారు. కాగా పోలీసుల వైఖరి నిరసిస్తూ న్యాయవాదులు చేస్తున్న విధుల బహిష్కరణ బుధవారం నాటికి ఐదోవ రోజుకు చేరుకుంది.

**నోటీసులు జారీ**

కాగా వన్ టౌన్ సిఐ , గన్ మెన్ పై చర్యలు తీసుకోవాలని బాధిత న్యాయవాది మార్కాపురి తిలక్ గోదావరిఖని మున్సిఫ్ కోర్టులో దాఖలు చేసిన ప్రైవేట్ కంప్లైంట్ పై వాంగ్మూలం రికార్డ్ చేసిన రెండవ అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ వెంకటేష్ ధ్రువ సిఐ తోపాటు గన్ మెన్ ప్రవీణ్ లకు నోటీసులు జారీ చేసి కేసును ఈనెల 20 వ తారీకు వాయిదా వేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు ఎరుకల ప్రదీప్ కుమార్ ,ముచ్చకుర్తి కుమార్, గోపాల్ రెడ్డి ,పంగ శంకర్ ,రాజ్ కుమార్ ,శ్రీలత ,సభ తబస్సుమ్, సీనియర్ న్యాయవాదులు పెట్టం శ్రీనివాస్ ,కోసాన శ్రీనివాస్, గుల్ల రమేష్, కిషన్ రావు, రామటెంకి శ్రీనివాస్ ,దుండే మల్లేష్ ,అసంపల్లి రవీందర్ ,సంతోష్ ,విక్రమ్ సింగ్ కిరణ్ ,శ్రీకాంత్, వెంకటేష్ ,శ్యాంసుందర్ ,పుట్ట అంజలి, స్రవంతి ,సౌందర్య, సువర్ణ తదితర సీనియర్ జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## భద్రాద్రి పవర్ ప్లాంట్ (బిటిపిఎస్) గేటు ముందు కాంట్రాక్ట్ కార్మికుల మెరుపు సమ్మె..

- **కాంట్రాక్టర్లు 6 నెలల నుండి బిల్లులు చెల్లించడం లేదని ఆందోళనకు దిగిన కార్మికులు.**

**మణుగూరు. ఫిబ్రవరి 18 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బి టి పి ఎస్) ప్రధాన గేటు వద్ద బుధవారం నాడు సి ఐ టి యు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు మెరుపు సమ్మెకు దిగారు. గత ఆరు నెలలుగా కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించకపోవడంతో కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వేతనాలు అందక రోజువారి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక

**మహాదేవపూర్ ఫిబ్రవరి 18 ( డిడి 9 వార్త )**

జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ కు మండలానికి చెందిన విద్యార్థులు ఎంపిక అయ్యారు. బుధవారం నాడు మండల స్థాయిలో నిర్వహించిన ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మహాదేవపూర్ బాలుర పాఠశాల 9వ తరగతి విద్యార్థిని సల్వాల సంకీర్తన ప్రథమ స్థానంలో నిలవగా, వి.అనుజ్ఞ బాలికల పాఠశాల మహాదేవపూర్, ఉల్లాసన

జిల్లా పరిషత్ స్కూల్ సూరారం, స్నేహిత కేజీబీవీ మహాదేవపూర్ కు చెందిన ముగ్గురు ద్వితీయస్థానం సాధించారు. వీరు ఈ నెల 28(జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా)న జిల్లా స్థాయిలో జరిగే ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పాల్గొననున్నారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తూ మహాదేవపూర్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభ వెలికి తీయడంలో టాలెంట్ టెస్ట్ ఉపయోగ పడుతుందని అన్నారు. ఫిజికల్ సైన్స్ ఫోరమ్ మండల కన్వీనర్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు, దేవేందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, భజన్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వంద శాతం పురోగతే లక్ష్యం

**జన్నామ ఫిబ్రవరి18(డిడి9) వార్త**

జనగామపేద మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్నదని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా పేక్*అన్నారు.

నిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ పని తీరు, ఆర్థిక ప్రణాళికలు, బ్యాంకు లింకేజి రుణాల పై బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో రివ్యూ కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా *కలెక్టర్ మాట్లాడుతూ.. క్రెడిట్ ప్లాన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, వేగవంతంగా లోన్ రికవరీ చేయాలని అధికారులను సూచించారు.

ఈ ఆర్థిక సంవత్సరం నెలరోజులు ఉన్నందున ఏపీఎం, సీసీ లకు ఉన్నలక్ష్యాలని చేరుకోవాలన్నారు స్త్రీ నిధి రుణాల టార్గెట్ వంద శాతాం ప్రగతి సాధించాలని, రికవరీ చేసే విషయం లో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు మహిళా సంఘాల కి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం కి సంబందించిన.. ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలన్నారు అలాగే.. బ్యాంకు లింకేజి కి సంబందించి..ప్రతీ మండలం యాక్షన్ ప్లాన్ పెట్టుకొని 15 రోజుల్లో టార్గెట్ చేరుకోవాలన్నారు

బ్యాంకు లింకేజి రుణాలు SHG సభ్యులకు మంజూరు చేసే విషయంలో LDM, APD లు సంయుక్తంగా సంబంధిత బ్యాంకు లను సందర్శించి మండలవారీగా ఇచ్చిన టార్గెట్ ప్రకారం గా రుణాలు మంజూరు అయ్యేలా పర్యవేక్షించాలన్నారు..

ఈ సమావేశం లో డి ఆర్డీ ఓ వసంత, ఏ పి డి నూరిద్దిన్, జిల్లా సమైఖ్య అధ్యక్షులు, ఓబీ సభ్యులు, స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ ప్రమీల, అసిస్టెంట్ మేనేజర్ లు, అన్ని మండలాల ఏపీఎం లు, సీసీ లు, జనగాం, స్టేషన్ ఘనపూర్ మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు







# అంగరంగ వైభవంగా కమలాపురం గ్రామంలో సేవాలాల్ జయంతి

- **ఘనంగా జరిపిన బంజారా నాయకులు**
- **బంజారా తండాలలో సేవాలాల్ మహారాజ్**
- **ఆలయ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన పోరిక గోవింద నాయక్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మంగపేట మండలం కమలాపురం గ్రామంలో బంజారా పెద్దలు నాయకుల ఆధ్వర్యంలో మహిళలు బంజారా ప్రజలు పాల్గొని పెద్ద ఎత్తున నిర్వహించారు

సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ములుగు మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్ మాట్లాడుతూఈ రోజు మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జయంతి వేడుకల్లో పాల్గొనడం నాకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉంది. సేవ, త్యాగం, నీతి, నిజాయితీ అనే విలువలను సమాజానికి బోధించిన మహనుభావుడు సేవాలాల్ మహారాజ్ గారు. బంజారా సమాజానికి ఆయన ఒక మార్గదర్శకుడు, ఆధ్యాత్మిక దిక్సూచి. సేవాలాల్ మహారాజ్ గారు సమాజంలో ఐక్యత, సమానత్వం, సోదరభావం పెంపొందించేందుకు కృషి చేశారు. ఆయన బోధనలు మనందరికీ ఆదర్శం. సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం ఆయన చూపిన మార్గంలో నడవాలి. ములుగు జిల్లాలో ప్రతి తండాల్లో ఒక సేవాలాల్ మహారాజ్ స్థల సేకరణ చేసి గుడి నిర్మించాలని దానికి ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా పోరిక గోవింద నాయక్ డిమాండ్ చేశారు. మన యువత సేవా భావంతో ముందుకు రావాలి. విద్య, క్రమశిక్షణ, ఐక్యత ద్వారా సమాజాన్ని అభివృద్ధి పరచాలి. సేవాలాల్ మహారాజ్ గారి ఆశయాలను నిలబెట్టడం మన బాధ్యత. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ గారికి మన ఘన నివాళులు అర్పిస్తూ పెద్ద ఎత్తున కమలాపురంలోని బంజారా సోదర సోదరీమణులందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గుగులోతు రాజు నాయక్ ఇస్లావత్ రాజు ఇంగ్రీ నాయక్ పోరిక సమ్మయ్య అజ్మీరా రాజు బాదావత్ శ్రీహరి భూక్య రవి భూక్య సంపత్ కుమార్ భూక్య నాయక్ గూగులోత్ సమ్మక్క గుగులోతు తిరుపతమ్మ భూక్య రవి అజ్మీర నరసయ్య తుక్కని శ్రీనివాస్ గూడూరు సత్యం యలవర్తి శ్రీనివాసరావు లకావత్ చందూలాల్ పగడాల వెంకట్ రెడ్డి గోమాస చంద్రరావు తదితర బంజారా నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యం..

- **భూక్య జంపన్న ఆధ్వర్యంలో 25వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు ప్రజలకు మరోసారి సేవా కార్యక్రమం రూపంలో వెలుగునిచ్చే ప్రయత్నం ప్రారంభమైంది. భారత రాష్ట్ర సమితి ములుగు నియోజకవర్గ జిల్లా నాయకుడు భూక్య జంపన్న గారి ఆధ్వర్యంలో 25వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఈ నెల 20వ తేదీ (శుక్రవారం) నిర్వహించనున్నారు. ఇప్పటికే 24 విడతలుగా విజయవంతంగా నిర్వహించిన ఈ శిబిరం ద్వారా వైల మంది పేద, మధ్యతరగతి ప్రజలకు కంటిచూపు సమస్యల నుంచి ఉపశమనం లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. 25వ విడతలో భాగంగా నిర్వహించనున్న ఈ శిబిరంలో పూర్తి స్థాయి కంటి పరీక్షలు నిర్వహించడమే కాకుండా, బీపీ, షుగర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు కూడా ఉచితంగా చేయనున్నట్లు చెప్పారు.

కంటి లోపం గుర్తించిన వారికి అవసరమైన చికిత్సతో పాటు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అర్హులైన వారికి మందులు, అవసరమైన సలహాలు కూడా అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

**అంధత్వ రహిత సమాజమే లక్ష్యం**

ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, “కంటిచూపు కోల్పోతే మనిషి జీవితమే చీకటిలోకి వెళ్లినట్లే. చాలామంది చిన్న సమస్యను పట్టించుకోకపోవడం వల్ల పెద్ద ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎవ్వరూ కూడా కంటి సమస్యలతో బాధపడకుండా, ప్రతి ఒక్కరూ స్వతంత్రంగా జీవించాలనే లక్ష్యంతోనే ఈ శిబిరాలను నిరంతరం నిర్వహిస్తున్నాం,” అని తెలిపారు.

**ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి**

కంటిచూపు మందగించిన వారు శుక్లాల సమస్యతో బాధపడుతున్న వారు తరచుగా కంటి నొప్పి, మసక చూపు వంటి సమస్యలు ఎదుర్కొంటున్న వారు

ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, వృద్ధులు ఈ శిబిరానికి అధిక సంఖ్యలో హాజరై ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కళ్లకు వెలుగు... జీవితానికి కొత్త ఆశ అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ శిబిరం ములుగు ప్రాంత ప్రజలకు మరింత ప్రయోజనకరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# వివోఏ సమస్యను పరిష్కరించాలి

**చిట్యాల ఫిబ్రవరి 18 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని గాంధీ వివోఏ సమస్యను పరిష్కరించాలని గౌరవ వేతనం రాకుండా ఇబ్బంది పెడుతున్న సీసీపై వెంటనే చర్యలు తీసుకొని వేతనం ఇప్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి ఎస్సీ ఎస్టీ కమిటీ మెంబర్ అంబాల చంద్రమౌళి మాదిగ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో డిఆర్డిఏ పీడి కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రానికి చెందిన గాంధీ వీవోఏ మారపల్లి రమాదేవి కి ఐదు నెలలుగా గౌరవవేతనం రాక నానా ఇబ్బందులు పడుతుందని తక్షణమే గౌరవ వేతనం ఇప్పించాలని,ఇబ్బంది పెడుతున్న సీసీపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన పీడీ విచారణ జరిపి వివో ఏ కు న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్యాల మధుకర్, ఓబి అధ్యక్షురాలు పోచారపు లక్ష్మి వివో ఏ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# నేడు ములుగు మున్సిపాలిటీ చైర్ పర్సన్ పదవి బాధ్యతలు స్వీకరణ

- **ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రివర్యులు సీతక్క**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఈనెల 19 న గురువారం రోజున ఉదయం 10:30 గంటలకు ములుగు మున్సిపల్ కార్యాలయంలో ములుగు మున్సిపాలిటీ మొట్టమొదటి చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టనున్న చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క మరియు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేస్తున్నారు. కావున ములుగు మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మండల జిల్లా నాయకులు అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్లు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, మరియు ఆప్తులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ,సకాలంలో తప్పక హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి ములుగు మున్సిపాలిటీ చైర్ పర్సన్ కోరుతున్నారు.

# భక్తులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

- **ఎమ్మెల్యే సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి ఫిబ్రవరి 18 ( డిడి 9 వార్త )**

లక్ష్మి నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు, విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం నాడు ఆయన రేగొండ మండలం కొడవటంచలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ తో కలిసి ఏర్పాట్ల పై పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 21 వరకు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ, 26 నుండి మార్చి 5 వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల నిర్వహణ జరుగుతుందని తెలిపారు. జాతర, బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈనెల 21వ తేదీన త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారితో పాటు శాసన సభ స్పీకర్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర వీఐపీ లు స్వామి వారి దర్శనార్థం కొడవటంచ రానున్నారని అన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది సుమారు 12 కోట్ల రూపాయలతో కొడవటంచ ఆలయం పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందని, భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, అందించాలని తెలిపారు. తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు తో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని సూచించారు. ఆలయ ఆవరణలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సైతం అందుబాటులో ఉంచాలని సూచించారు. అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొడవటంచను కలుపుకొని ఉన్న ప్రధాన రహదారులకు ఇరువైపుల పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు తొలగించాలని సూచించారు. వీఐపీలు, ఇతర ప్రైవేట్ వాహనాల పార్కింగ్ కోసం పార్కింగ్ స్థలాలను గుర్తించి సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి రోజు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు.



**కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ**

కొడవటంచ ఆలయం పునర్నిర్మాణం విగ్రహ పునః ప్రతిష్ఠ, బ్రహ్మోత్సవాల సందర్భంగా అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని స్పష్టంచేశారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విధులు నిర్వహణకు అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ జాతర బ్రహ్మోత్సవాలు , పునః ప్రతిష్ట కార్యక్రమాలకు పటిష్ఠ బందోబస్త్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీఐపీల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తామని జాతర కు వచ్చే భక్తులకు ఇబ్బంధులు తలెత్తకుండా పోలీసు శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. సమీక్ష అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ పునర్నిర్మాణం జరిపిన ఆలయం వద్ద గుమ్మడికాయ కొట్టి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల స్థాయి భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభా పరీక్ష...

**ఫిబ్రవరి 18 డిడి 9 వార్త**
**వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభా పరీక్షను ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ పరీక్ష ప్రాముఖ్యతను వివరించారు. రోజు మనం చూసే సూర్యోదయం నుంచి చేతిలోని స్మార్ట్ ఫోన్ వరకు ప్రతిదీ భౌతిక, రసాయన శాస్త్రాల సూత్రాల ఆధారంగా నే పని చేస్తుందని తెలిపారు. విజ్ఞాన శాస్త్రానికి పునాది జిజ్ఞాస అని, ప్రశ్నలు అడగడం నేర్చుకోవడమే నిజమైన విద్య అని పేర్కొన్నారు. సైన్స్ అంటే కేవలం మార్కుల కోసం చదివే సబ్జెక్ట్ కాదని, అది ఒక జీవన విధానం అని స్పష్టం చేశారు . ఈ టాలెంట్ టెస్ట్ గెలుపు ఓటమిల కోసం కాకుండా విద్యార్థుల లో ఆలోచన శక్తినీ పెంపొందించేందుకు నిర్వహించబడిందని తెలిపారు. ఈ పోటీలో మొదటి బహుమతి పడాల రామ్ చరణ్ (జడ్.పి.హెచ్.ఎస్ వెంకటాపురం) ద్వితీయ బహుమతి బొల్లె వైష్ణవి (కే జీబీవీ) వెంకటాపురం. తృతీయ బహుమతి కనుకుంట్ల శ్రావిక (జడ్పీహెచ్ఎస్ వెంకటాపురం) గెలుపొందగా వీరిని ఉపాధ్యాయులు అభినందించారు. వీరు ఈ నెల 21వ తేదీన జరిగే జిల్లా స్థాయి పోటీలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు బి. జయరామ్, ఎల్ రమేష్, ఉపాధ్యాయులు డి.శోభన్, R.రాజు, టి. సరిత, వై .శిరీష పాల్గొన్నారు.



# దివాళ కోరు స్థితిలో రైస్ మిల్లర్లు

- **సరిగా లేని ప్రభుత్వ విధానాలు**
- **ప్రభుత్వానికి సరైన సమాచారం ఇవ్వని అధికారులు**
- **నష్టాల ఊబిలో రైస్ మిల్లర్లు**
- **ఆత్మహత్యలే శరణ్యం అంటున్నవైనం**
- **మిల్లింగ్ చార్జీలు వెంటనే చెల్లించాలి**
- **నష్టపోయిన మిల్లర్లకు ప్రభుత్వం చేయూతనందించాలి**
- **రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలోని రైస్ ఇండస్ట్రీ పరిస్థితి ఇవాళ దివాలకోరు స్థితిలో ఉందని రైస్ మిల్లర్ల అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. దీనికి కారణం ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలనీ, సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోవడమే ఈ దుస్థితికి కారణం అని ఆయన అన్నారు. అలా తీసుకోకుండా కింది స్థాయిలో ఉన్న అధికారులు కూడా కొంత ప్రభుత్వానికి సరైన సమాచారం ఇవ్వకపోవడంతో మిల్లర్లు నష్టపోతున్నారని ఆయన ఆవేదన చెందారు. మిల్లర్ల దుస్థితిపై తాము ఇచ్చే వినతులను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోలేక పోవడంతో మిల్లర్లు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ విధివిధానాలు కారణంగా మిల్లర్లు డిఫాల్టర్లుగా మిగిలిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. మిల్లర్లు డిఫాల్ట్ కాకుండా ఉండాలంటే, మీరిచ్చే సీఎంఆర్ ధాన్యానికి రేషియో ప్రకారంగా బియ్యం ఇవ్వడానికి తమ సిద్ధంగా ఉన్నప్పటికీ, మీ పాలసీ విధానంలో లోపాలు పెట్టుకొని మమ్మల్ని డిఫాల్ట్ చేయడం తగదని తెలిపారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుగా డిఫాల్ట్ అయ్యారనే కారణంతో 25% పెనాల్టీ, 12% ఇంట్రెస్ట్ వేసి మిల్లర్లను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివరించారు. ప్రభుత్వ విధానాల కారణంగా ఇండస్ట్రీలను, మిల్లర్లను ప్రజల్లో దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నం ప్రభుత్వము, అధికారులు చేస్తున్నారని బాదం ప్రవీణ్ ఆవేదన చెందారు. నష్టాల పాలైన మిల్లర్లకు ప్రభుత్వం కొంత వెసులుబాటు ఇచ్చి ఆదుకోవాల్సింది పోయి వారిపై మరింత భారం మోపడం సరైనది కాదని ఆయన తెలిపారు. ప్రభుత్వ విధానాల కారణంగా చాలామంది మిల్లర్లు దివాలా తీసి నష్టాలపాలయ్యారని, ఆత్మహత్యాలు చేసుకునే పరిస్థితిలో ఉన్నారని, ఇప్పటికైనా వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మిల్లర్ల దుస్థితిని ప్రభుత్వ పెద్దలు ఆలోచించి వారి పరిస్థితిని అర్థం చేసుకొని చేయూతను అందించాలని ఆయన తెలిపారు. డిఫాల్ట్ మిల్లర్లే కాకుండా మేము కూడా ధాన్యాన్ని మరాడించి బియ్యం ఇస్తున్నామని, మా సీఎంఆర్ చార్జీలను ఇవ్వాలని అడుగుతున్నామని, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.



# శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయ హుండీ లెక్కింపు..

**మణుగూరు. ఫిబ్రవరి 18**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. దేవాదాయ ధర్మాదాయ శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీ నీలకంటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా భక్తులు సమర్పించుకున్న కానుకల హుండీలు లెక్కింపు చేయడం జరిగింది హుండీల ద్వారా రూ 1,45,747/రూపాయలు, కళ్యాణం రసీదులు ద్వారా రూ 8,928/ , తైబజార్ షాపులు ద్వారా 16,500/, దర్శనం టికెట్ల ద్వారా రూ 45,000/ కళ్యాణ కట్నాలు ద్వారా రూ 13,420/, ఇతర ఆదాయమల ద్వారా రూ 80,000/ ఆదాయం వచ్చినది మహాశివరాత్రి మొత్తం ఆదాయము రూ 3,10,333/ వచ్చినది.ఈరోజు హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాలయం ఈవో ఎన్ శేషయ్య, కొత్తగూడెం డివిజన్ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ గారు గ్రామస్తులు, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





# మున్సిపాలిటీ చైర్మన్ సన్మానించిన సింగపురం ఇమ్మానియేల్ రాజ్

**జనగామ ఫిబ్రవరి 18 (డిడి 9 వార్త )**

స్టేషన్ ఘనపూర్ లో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎలక్షన్లో ఘన విజయం సాధించి చైర్మన్ గా ఎన్నికైన తాటికొండ వినయ్ (సన్నీ) గారిని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ * సింగపురం ఇందిరా* తనయుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ వారి కార్యాలయంలో బుధవారం శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక గారు,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సింగపురం నాగయ్య ,జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్, జీడి కోర్నెల్ గారు,జిల్లా కన్వీనర్ మర్రి దుర్గాప్రసాద్ జాఫర్ఘడ్ మండ సీనియర్ నాయకులు డేవిడ్ బాబు, చిల్పూరు మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ చాగంటి మణీ గారు,చిల్పురు మండల మాజీ అధ్యక్షులు ధార మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





## ఐపీఎస్–2026 టెక్నో గెలాక్సీ ఎగ్జిబిషన్‌లో

# ఎన్‌టీపీసీ రామగుండం ప్రతిభ

- **సాంకేతిక ఆవిష్కరణలకు జాతీయ వేదికపై ప్రశంసలు – తెలంగాణ టీమ్ కు రన్నరప్ అవార్డు**

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 18 (డిడి9 వార్త):**

ఎన్టిపిసి రామగుండం మరియు తెలంగాణ బృందం, ఫిబ్రవరి 13 నుండి 15 వరకు ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్ లో నిర్వహించిన ఇండియన్ పవర్ స్టేషన్ (ఐ పి యస్) 2026 సదస్సులో భాగంగా జరిగిన టెక్నో గెలాక్సీ ఎగ్జిబిషన్‌లో పాల్గొని తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించింది. "ఆప్తమైసింగ్ థర్మల్ జనరేషన్ విత్ క్వాలిటీ అండ్ రీ లయబిలిటీ అనే థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించబడింది. ఈ ప్రదర్శనకు ఆర్ అండ్ టీ విభాగం నుండి మూడు మోడళ్లను ఎంపిక చేశారు. అందులో ఆర్ ఎస్ టి పి ఎస్ లోని ఎంజీఆర్ టీమ్ అభివృద్ధి చేసిన అబ్సొల్యూట్ బ్లాక్ సిస్టమ్, అలాగే FM Testpp సమర్పించిన BelthydorX Modelలకు ప్రత్యేక ప్రశంసలు లభించాయి. టెక్నో గెలాక్సీ అవార్డుల్లో సదర్న్ రీజియన్ ఫస్ట్ రన్నరప్‌గా నిలిచి సాంకేతిక నైపుణ్యం, నవీనత పట్ల తమ నిబద్ధతను చాటింది. ఈ విజయం ఎన్‌టీపీసీ రామగుండం మరియు తెలంగాణ బృందం ప్రతిభకు జాతీయ స్థాయిలో లభించిన గుర్తింపుగా నిలిచింది.



# విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలి – ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు

**వాజేడు, ఫిబ్రవరి 18 (డీడీ9 వార్త):**

విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని 8వ, 9వ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్ర విభాగంలో ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ వెంకటేశ్వరరావు, ఆన్‌లైన్ పరీక్షలో పాటించాల్సిన నియమాలు, నిబంధనలు వివరించారు. విద్యార్థులు సైన్స్‌లో ఆసక్తి పెంచుకుని, శాస్త్రీయ ఆలోచన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ నెల 23న జరిగే జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో వాజేడు మండలం పేరు నిలబెట్టాలని విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చారు.

శాస్త్రీయ దృక్పథంతో ముందుకెళ్లాలి - హెచ్ఎం సోయం ఆనందరావు

పాఠశాల విద్యార్థులు విద్యార్థి దశలోనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని ముందుకు సాగాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు పేర్కొన్నారు. భవిష్యత్తు సైన్స్ ఆధారంగానే రూపుదిద్దుకుంటుందని, నూతన ఆవిష్కరణల ద్వారా మానవ జీవితం మరింత సౌకర్యవంతంగా మారుతుందని తెలిపారు.

అనంతరం టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన చిగురు మహేష్, జ్యోతి, లోకేష్‌లను మండల విద్యాశాఖ అధికారితో కలిసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో జడ్‌పిహెచ్ఎస్ వాజేడు, నాగారం కేజీబీవీ వాజేడు, ఆశ్రమ పాఠశాల పేరూరు, పెద్దగొల్లగూడెం, జడ్‌పిహెచ్ఎస్ ధర్మవరం పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యాక్సిన్ వేయిస్తె.. వ్యాధుల నుంచిరక్షనె...!!

- **ఆవుపాలు,, గేదె పాలు ఆరోగ్యా నికి అమృతం,,,**
- **పశులకు వైద్యంచేయించితేనె**
- **నష్టంవాటిల్లకుండా ఉంటుంది**
- **వ్యాధులు రాకుండా కాపాడిన వారవుతారు,,**
- **పశువైద్యులు డాక్టర్ రాజశే ఖర్ వెల్లడి,,**
- **కాటాపురంలో మెగా పశువైద్య శిభిరం,,,**
- **రైతులనుంచి అపూర్వ స్పంద న,,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త ఫిబ్రవరి18**

వ్యాక్సిన్ చేయిస్తెనె పశువులకు వ్యాదులనుంచి రక్షనె ఉంటుందని పశువుల వైద్యులు రైతులకు పదే పదే సూచనలిస్తున్నారు మండలవ్యాప్తంగా గ్రామాలలో పర్యటిస్తు వ్యాక్సినేషన్ టీకాలు చేస్తున్నారు తాడ్వాయిపశువైద్య అధికారిరాజశేఖర్ ఆదావర్యంలో సాయవైద్యులు రాజు, ప్రసన్న, గోపాలమిత్ర సూపర్ వైజర్,,గోపాలమిత్ర రాంబాబు పశువులకు టీకాలుచేస్తున్నారు కాటాపురంలోని పశువైద్యశాల ఆవరణలో మెగావైద్యశిబిరం ఏర్పాటు చేశారు రైతులనుంచి అపూర్వస్పందన వచ్చింది కాటాపురం,,ఎస్సీకాలని,,పెరకవాడ,,రామాలయ వీది,ముస్లింకాలనీ,,క్రాస్ రోడ్డు పాతబస్టాండ్ ,ఐలాపురం, చర్చివాడ లనుంచి పెద్దమొత్తంలొ పాడిగేదెలు,,ఆవులు,,దూడలు దుక్కిటెద్దులను తీసుకొచ్చి మందులను తీసుకెల్లారువైద్యులు సంతోషం వ్యక్తంచేశారు, ఈ ఏరియలొ పశువు సందర్భంగా ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు వేసవిలోపటె వ్యాదులు ప్రబలుతాయన్నారు ఈసమయంలొ కాపాడినట్లయితె వ్యాదులనుంచి గట్టిక్కినట్లేన్నారు,,గ్రామంలోని రైతులు ప్రజాప్రతినిధులు యువకులు,,మహిళారైతులుహజరయ్యారు,,ఈ ఏరియలొ ఇండ్లలొ పాడిపశువులు బాగా ఉన్నందున వాటిని కాపాడుకున్నట్లయితె ఇంటిల్లిపాదికి లబ్ది పొందవచ్చును పాలు పెరుగు,,పోలాలు సాగు,,ఇలాంటివి వాటినుంచె వస్తాయి వాటినికాపాడితె ఇంటిల్లిపాదిని మంచి ఆహారం ఇస్తాయన్నారు,,



## సినిమా పేరే కొత్త సినిమా రెండవ పోస్టర్ ను

# ఆవిష్కరించిన దర్శకుడు రాంగోపాల్ వర్మ

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 19:**

సినిమా అంటే హైదరాబాదులోనే కాదు మనం ఉన్న ఊర్లో కూడా తీసుకోవచ్చు అని తీసి చూపించిన సినిమా ఈ కొత్త సినిమా (సినిమా పేరే కొత్త సినిమా). గత నెలలో మొదటి పోస్టర్ విడుదల చేసుకొని సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే, ఈ సినిమా కి దర్శకునిగా & నిర్మాతగా అజార్ అన్ని తానై అజార్ సినీ ఏరినా అనే బ్యానర్ పై ఈ సినిమాని నిర్మించారు. తాజాగా ఈ సినిమా రెండవ పోస్టర్ ను ఇండియన్ సంచలన దర్శకుడు రాంగోపాల్ వర్మ చే విడుదల చేయించడం జరిగింది. గోదావరిఖనిలో గోదావరిఖని వాళ్ళని పెట్టుకొని ఈ సినిమా నిర్మించారు. ఇది పక్కా తెలంగాణ యాసలో ఉంటుంది. ఈ సినిమాలో నటించిన అందరూ కొత్త వాళ్లే కావడం విశేషం, 100 మందికి పైగా కొత్త వాళ్లను పెట్టి సినిమా తీసి ఈ సినిమాకి కొత్త సినిమా అని పేరు పెట్టడం జరిగింది. ఇలాంటి సినిమాలు హిట్ కావడం కొత్త తరం వారికి కొత్తగా సినిమాలు తీద్దాం అనుకుంటున్న వారికి ఒక స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. ఈ సినిమా మొత్తం పనులు పూర్తి చేసుకొని ఏప్రిల్ లో విడుదలకు సిద్ధమవుతుంది.



# వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య గారిని అభినందించిన వేం నరేందర్ రెడ్డి

**జనగామ ఫిబ్రవరి 18 (డిడి 9 వార్త)**

సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి.*

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించడంలో, చైర్మన్ స్థానాలు కైవసం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తొర్రూరు మున్సిపాలిటీ విజయంలో కీలక పాత్ర పోషించినందుకు ఎంపీ కడియం కావ్యను ప్రశంసించారు. అలాగే స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించిన సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి సైతం వేం నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే కడియం శ్రీహరి బావ మృతి చెందగా, ఆయన దశదిన కర్మ కార్యక్రమానికి మహబూబాబాద్‌లోని వారి నివాసానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యతో పాటు కుటుంబ సభ్యులు కలిసి వెళ్తుండగా మహబూబాబాద్ జిల్లా రెడ్డియాల పర్యటనలో ఉన్న వేం నరేందర్ రెడ్డి గారికి ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వాహనాలను ఆపి పరస్పరం పలకరించుకున్నారు.



కాసేపు సరదాగా మాట్లాడుకున్నారు. అనుకోకుండా కలిసిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలను చూసి వేం నరేందర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# తొర్రూర్ పట్టణంలో అంబరానంటిన కాంగ్రెస్ సంబరాలు

- **భారీ ర్యాలీతో విజయోత్సాహం – మార్మోగిన "జై యశస్విని రెడ్డి", "జై ఝాన్సి కీరెడ్డి" నినాదాలు**

**పాలకుర్తి ఫిబ్రవరి 18(డిడి 9 వార్త)**

తొర్రూర్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో విజయోత్సవ సంబరాలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా జరిగిన విజయోత్సవ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సీపీఐ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాలు ఊపుతూ నినాదాలతో సంబరాలు జరుపుకున్నారు ర్యాలీ సందర్భంగా "జై యశస్విని రెడ్డి", "జై ఝాన్సి రెడ్డి" అంటూ మార్మోగిన నినాదాలు పట్టణమంతా రాజకీయ ఉత్సాహాన్ని రేకెత్తించాయి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు హాజరై ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ నియోజకవర్గం మా కుటుంబం ప్రజలు సంతోషంగా ఉండలనేదే మా సంకల్పం కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి చూసుకుంటా తొర్రూర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం గెలుపుగా మారిందని, ఇది ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ



మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల్లో వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ..* ఈ విజయం కార్యకర్తల అంకితభావం, నాయకత్వం, ప్రజా దైవ మద్దతు వల్లే సాధ్యమైందని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని నాయకులకు సూచిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు ర్యాలీ అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలను అభినందించి, పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం మీద ఈ విజయోత్సవ కార్యక్రమం తొరూర్ పట్టణంలో రాజకీయ ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది

# పోరాడి సాధించుకున్న తెలంగాణలో పాలమూరు జిల్లాకు అడగడుగునా అన్యాయమే..

- **సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్..**
- **లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తేనే వలసలు ఆగుతాయి**




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఫిబ్రవరి18):::**

నీలో నిధులు నియామకాలకై పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పాలమూరు జిల్లాకు అడుగడుగునా అన్యాయం జరుగుతుందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు ముఖ్యంగా సాగు త్రాగునీటి విషయంలో పాలమూరు జిల్లాకు తీవ్ర అన్యాయమే జరుగుతుందని బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని పెన్షనర్ భవన్ లో ఏర్పాటు చేసిన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదు అనే సదస్సులో ఆయన ప్రసంగించారు పాలమూరు జిల్లా మీద నుండి కృష్ణానది ప్రవహిస్తున్న జిల్లాకు సాగునీరు త్రాగునీరు మాత్రం అందడం లేదనీ రాజకీయ నాయకులు ప్రతి ఎన్నికలలో కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్రం ఏర్పడ్డాక పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని చెప్పిన వాళ్లే కానీ ఇప్పటివరకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్లు నిర్మాణం చేపట్టలేదనీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించాలని ఇప్పటివరకు ఎన్నో సార్లు పాలమూరు ఆధ్యయన వేదిక ఎన్నో సార్లు రకరకాల నిరసన కార్యక్రమాలు పాదయాత్రలు మంత్రులకు డిప్యూటీ సీఎంకు సైతం మెమోరండాలు అందజేయడం జరిగిందనీ అయినా ఆ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం లేదనిగత ప్రభుత్వ హయాంలో కూడా డిజైన్లు మార్చారే తప్ప లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టలేదనీ ఆ తర్వాత అధికారంలోకి వస్తే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని చెప్పిన కాంగ్రెస్ నేతలు కూడా ఇప్పటివరకు పనులు చేపట్టడం లేదనీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పై ప్రజలు గట్టిగా పోరాడితే తప్ప నీళ్ళ కరువు ఏర్పడే పరిస్థితి ఉందినీ ఇప్పటికే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నుండి కాలువల ద్వారా నల్గొండకు నీళ్లు తరలించే ప్రయత్నం జరుగుతుందని దీనిపై ప్రజలు చైతన్యవంతంగా పోరాడాలని పిలుపునిచ్చారు లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మిస్తే తప్ప వలసలు ఆగవని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్థిక శాస్త్రవేత్త డి.నరసింహారెడ్డి పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహకార దర్శి తిరుమలయ్య రవీంద్రనాథ్ అర్జునప్ప,టీజీ. శ్రీనివాస్ మందారం నరసింహులు తదితరులు పాల్గొన్నారు..



# దళిత మహిళ కౌన్సిలర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**జనగామ ఫిబ్రవరి18(డిడి9) వార్త**

జనగామఈ రోజున మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో 8వ వార్డ్ కౌన్సిలర్ సంధుపట్ల మంజుల ఓటు హక్కు వినియోగించకుండా అడ్డుపడి ఒక దళిత మహిళ అని కూడా చూడకుండా దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ చెంచారపు కరుణాకర్ రెడ్డి, మారబోయిన పాండు గుండాలను వెంటనే sc, st అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈరోజు జనగామ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన మున్సిపల్ కౌన్సిలర్లు ఊడుగుల కిష్టయ్య గారు, పానుగంటి సువార్త ప్రవీణ్ సజ్జ దుర్గప్రసాద్ మాట్లాడుతూ ఒక దళిత మహిళ మీద చైర్మన్ ఎన్నిక అవుతున్న లైవ్ కార్యక్రమం లో దాడి చేసిన కూడ ఇంతవరకు వాళ్ళను అరెస్ట్ చేయకపోవడం చాలా సిగ్గు చేటు. ఎట్టి పరిస్థితుల్లో వాళ్ళను అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపకపోతే మాత్రం రేపటి నుండి జనగామ లో దళితసంఘాల ఆధ్వర్యంలో రాస్తా రోకో లు, నిరాహార దీక్షలు చేపట్టి, sc, st కమిషన్ లో పిర్యాదు చేస్తాం అని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పసుల ఏబెల్, గద్దల నర్సింగరావు, కన్నారపు పరుశరాములు, మల్లిరాజు, వాంకుడోత్ అనిత, తిప్పారపు విజయ్, కన్నారపు శివశంకర్, ఊడుగుల సాగర్, కందుకూరి ప్రభాకర్, తాళ్లపల్లి సురేష్, బొట్ల శంకర్, తిప్పారపు అనిల్, తోట సునీల్, కొమ్ము రాజు, బక్క సునీల్, గద్ద సాయికుమార్, గుజ్జిక రాజు, ఇరుగు యాకన్న మరియు వివిధ కుల సంఘ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# విస్తృతంగా వాహన తనిఖీలు

**మహాదేవపూర్ ఫిబ్రవరి 18( డిడి 9 వార్త )**

జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. నిత్యం కూంబింగ్ లు, పెట్రోలింగ్ లు, నాకా బంధీలతో పాటు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. బుధవారం నాడు జిల్లాలోని మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల పత్రాలను పరిశీలించడం తో పాటు అనుమానితులను, కొత్తవారిని గుర్తిస్తూ వారి వివరాలు సేకరిస్తూ వదిలి పెట్టారు. ఈ తనిఖీల్లో సిబ్బంది కిరణ్, చంద్ర మౌళి తో పాటు స్పెషల్ పోలీసులు ఉన్నారు.




# భద్రాచలంలో భారీగా పశువుల పట్టివేత

- కంటైనర్‌లో తరలిస్తున్న 75 మూగజీవాల రక్షణ
- నిందితులు అరెస్ట్.. పాల్వంచ గోశాలకు పశువుల తరలింపు

**భద్రాచలం, ఫిబ్రవరి 18 డిడి9 వార్త**

భద్రాచలం పట్టణంలో అక్రమ పశువుల రవాణా గుట్టును పోలీసులు రట్టు చేశారు. కంటైనర్‌లో అత్యంత దారుణంగా, కుక్కి కుక్కి తరలిస్తున్న 75 పశువులను బుధవారం భద్రాచలం చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం..

నమ్మదగిన సమాచారంతో భద్రాచలం పోలీసులు స్థానిక చెక్‌పోస్ట్ వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన ఒక కంటైనర్‌ను ఆపి తనిఖీ చేయగా, లోపల ఉన్న దృశ్యం చూసి పోలీసులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎటువంటి అనుమతులు లేకుండా, కనీస గాలి కూడా ఆడని స్థితిలో 75 పశువులను హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు గుర్తించారు.

కేసు నమోదు గోశాలకు తరలింపు

వెంటనే స్పందించిన పోలీసులు కంటైనర్‌ను సీజ్ చేసి, రవాణాకు పాల్పడుతున్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. రక్షించిన మూగజీవాలను మెరుగైన సంరక్షణ కోసం తక్షణమే పాల్వంచ లోని గోశాలకు తరలించారు. అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి, దీని వెనుక ఉన్న ముఠా ఎవరనే కోణంలో దర్యాప్తు వేగవంతం చేశారు. మతపరమైన మనోభావాలకు భంగం కలిగించేలా, చట్టవిరుద్ధంగా పశువుల తరలింపు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో "ఆ ముగ్గురిదే" హవా?

- అక్రమ నిర్మాణాలపై లక్షల్లో వసూళ్ల ఆరోపణలు
- విజిలెన్స్,ఎసిబి, నిఘా, పెట్టాలంటూ ప్రజల డిమాండ్




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 18 (డిడి 9 వార్త):::**

అక్రమ నిర్మాణాలను కట్టడి చేసేందుకు ప్రతి సర్కిల్ కార్యాలయాల్లో ఎసిపి,సెక్షన్ ఆఫీసర్ ల కింద చైన్ మేన్లు ఉంటారన్నది అందరికీ తెలిసిన విషయమే.పై అధికారులు వారిపై ఎంతో నమ్మకం పెట్టుకుని పనులను నిర్వర్తిస్తూ ఉంటారు.ఆ నమ్మకమే అధికారులకు శాపంగా మారుతుందని రాజేంద్రనగర్ జోన్ ప్రాంతాల ప్రజలు అంటున్నారు.వివరాల్లోకి వెలితే

రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో పనిచేస్తున్న ముగ్గురు చైన్ మేన్లు,ఆయా డివిజన్ లల్లో నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణాల వద్దకు వెళ్లి అనుమతులను పరిశీలిస్తారు, తరువాత అనుమతులకు విరుద్ధంగా భవనాన్ని నిర్మిస్తున్నారని ఏరియాను బట్టి ఫ్లోర్ కి రూ. 3, నుంచి 5 లక్షలు ఫిక్స్ చేస్తారు. అడిగినంత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని లేకుంటే నోటీసులను అందించి కూల్చివేతలు చేపడతామని హెచ్చరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి. చేసేదేమి లేక కొందరు వారు అడిగినంత ఇచ్చుకుంటున్నారు,మరి కొందరు అంత ఇచ్చుకోలేమని ప్రాధేయ పడుతున్నారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అడిగినంత ఇచ్చుకుంటే ఎలాంటి నోటీసులు ఉండవు, ఇచ్చుకోకపోతే'పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి నోటీసులను జారీ చేసి బయబ్రాంతులకు గురిచేస్తున్నారని నిర్మాణదారులు వాపోతున్నారు.

విచ్చలవిడిగా అక్రమ వసూళ్లకు పాల్పడుతు ప్రభుత్వ ఆధాయానికి పేద్ద మొత్తంలో గండి కొడుతున్నారని బహిరంగ ఆరోపణలు లేకపోలేదు.ఈ ముగ్గురి చైన్ మేన్ల నడవడిపై రాజేంద్రనగర్, అత్తాపూర్,సర్కిల్ కార్యాలయాల

వర్గాల్లోనే కాకుండా స్థానిక బిల్డర్లు, ప్రజల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. అక్రమ నిర్మాణాలను అడ్డుకోకుండా

"సర్దుబాటు" పేరిట లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన జరిమానాలు, రెగ్యులరైజేషన్ ఫీజులు పూర్తిస్థాయిలో జమ అవుతున్నాయా.? అన్న సందేహాలు కూడా స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి."ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి,వ్యక్తిగత లాభాలు పొందుతున్నారా.?" అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిల్,టౌన్ ప్లానింగ్ సెక్షన్ల చుట్టూ నెలకొన్న ఈ వివాదం,విజిలెన్స్,ఎసిబి,జీహెచ్ఎంసీ ఉన్నతాధికారుల దృష్టికి చేరుతుందా.? చర్యలు తీసుకుంటారా.? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# రోడ్డు పై మురుగు-కంపు కొడుతున్న దారి


- పట్టించుకోని యంత్రాంగం
- క్లియర్ చేయాలనీ చెప్పిన పెడ చేవిన పెడుతున్న యాజమాన్యం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 18(డిడి 9వార్త)**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ బీజాపూర్ ప్రధాన ప్రధాన రహదారిపై మురుగు ఎరులై పారుతుంది. ట్రాఫిక్ సిగ్నల్ పక్కనే ఉన్న బడా షాపింగ్ కాంప్లెక్స్ నుండి వెలువడుతున్న డ్రైనేజి లైక్ అయి రోడ్డుపై పారుతుందని వాహనదారులు పాదాచారులు వాపోతున్నారు. ఈ దారిలో వెళ్లాలంటే ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని అంటున్నారు. భువన యజమానికి డ్రైనేజీ రోడ్డుపై పారకుండా చూసుకోవాలని పలుమార్లు చెప్పినా పెడచెవిన పెడుతున్నాడని అంటున్నారు. మున్సిపల్ యంత్రాగం ఇప్పటికైనా పట్టించుకుని మురుగు రోడ్డుపై పారకుండా చర్యలు



చేపట్టి భవన యజమానిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు



వాహనదారులు పాదాచారులు డిమాండ్ చేస్తున్నారు.



# పెద్దపల్లి జిల్లాలో ఆర్టీఐ కమిషనర్ల పర్యటన – దేవాలయ దర్శనం, గనుల పరిశీలన

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 18 (డిడి9 వార్త):**

పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, దేశాల భూపాల్, మోసిన పర్వీన్, బోరెడ్డి అయోధ్య రెడ్డి గోదావరిఖని-సుందిల్లలోని పురాతన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

అనంతరం గోదావరిఖని ఆర్జీ-1 ఏరియాలోని 2ఏ భూగర్భ బొగ్గు గని మరియు ఓ.సి-5 గనులను కమిషనర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్జీ-1 జీఎం అధికారులు ఉద్యోగుల పని విధి విధానాలు, బొగ్గు ఉత్పత్తి, తరలింపు ప్రక్రియలను వివరించారు.


ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జీఎం కె.చంద్రశేఖర్, ఏ.జీఎం ఎ.ఆంజనేయులు, సీఎం ఓ ఏ ఐ జనరల్ సెక్రటరీ కె.మల్లేశం, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.రమేష్, ఏజెంట్ డి.రమేష్, మేనేజర్ ఎస్‌కే.అల్లావుద్దీన్, డీజీఎం (ఫారెస్ట్) బి.కర్ణ, అదనపు మేనేజర్ దొంత వెంకటేశ్వర్లు, సర్వే ఆఫీసర్ డి.చంద్రమౌళి, వెల్ఫేర్ ఆఫీసర్ డి.గణేష్, సెక్యూరిటీ ఆఫీసర్ యం.వీరారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# వావిలాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణానికి సంబంధించిన పాలకుర్తి తహసీల్దార్ వివరణ

**పాలకుర్తి ఫిబ్రవరి 18(డిడి 9 వార్త)**

వావిలాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (MPPS) ప్రాంగణానికి సంబంధించిన అంశంపై ఇటీవల రోజుల్లో కొన్ని అపోహలు మరియు అవాస్తవ ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు వాస్తవ పరిస్థితులను తెలియజేయడం అవసరమని భావించి పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయం వివరణ

శ్రీమతి దొంగారి శ్రీలత, భర్త ఉపేందర్ రావు గారు పాఠశాల ప్రాంగణంలోని స్థలంపై హక్కు ఉన్నదని పేర్కొంటూ, ప్రభుత్వ స్థలాన్ని వ్యక్తిగత అవసరాలకు కేటాయించవలెనని విజ్ఞప్తి చేయుచున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ స్థానికంగా విచారణ చేపట్టగా, సంబంధిత స్థలం పాఠశాల అవసరాలకు వినియోగంలో ఉన్నదని మరియు ప్రభుత్వ రికార్డుల ప్రకారం పాఠశాలకు చెందినదని నిర్ధారించబడినది అయితే, మానవతా దృక్పథంతో ఆమె పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, గ్రామ సభలో 300 చదరపు గజాల ఇంటి స్థలాన్ని వావిలాల గ్రామంలో కేటాయించుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేయబడింది. అయినప్పటికీ, ఆమె ఆ స్థలాన్ని స్వీకరించకుండా, 300 చదరపు గజాల ఇంటి స్థలం తో పాటు డబుల్ బెడ్ రూం ఇల్లు (2 BHK) గృహాన్ని కూడా కేటాయించవలెనని డిమాండ్ చేయుచున్నారు ఇదేకాక, తరచు ఆమె పాఠశాల తరగతి గదులకు తాళాలు వేయడం ద్వారా విద్యార్థులు తరగతులకు హాజరు కాకుండా అడ్డంకులు కల్పించడం, పాఠశాల నిర్వహణలో అంతరాయం కలుగజేయడం గమనించబడింది. ఉపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులపై అనుచితమైన మరియు అవమానకరమైన భాషను ఉపయోగించడం జరిగినది. ఈ విదమైన చర్యలు విద్యార్థుల విద్యా హక్కులను ప్రభావితం చేస్తున్నాయి స్థానిక విచారణలో ఈ విషయమై సంబంధిత అధికారులను బెదిరిస్తూ ఒత్తిడికి గురిచేస్తున్నారు. ఆమె కుమారుడు శ్రీ దొంగారి సంతోష్, తండ్రి ఉపేందర్ రావు గారు కూడా ఈ చర్యలకు తన తల్లిని ప్రేరేపిస్తున్నట్లు తెలియవచ్చింది.



ప్రెస్ నోట్

తేదీ:18.02.2026.
స్థలం: వావిలాల గ్రామం

వావిలాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (MPPS) ప్రాంగణానికి సంబంధించిన అంశంపై ఇటీవల రోజుల్లో కొన్ని అపోహలు మరియు అవాస్తవ ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు వాస్తవ పరిస్థితులను తెలియజేయడం అవసరమని భావించబడింది.

శ్రీమతి దొంగారి శ్రీలత, భర్త ఉపేందర్ రావు గారు పాఠశాల ప్రాంగణంలోని స్థలంపై హక్కు ఉన్నదని పేర్కొంటూ, ప్రభుత్వ స్థలాన్ని వ్యక్తిగత అవసరాలకు కేటాయించవలెనని విజ్ఞప్తి చేయుచున్నారు. ఈ విషయంపై స్థానికంగా విచారణ చేపట్టగా, సంబంధిత స్థలం పాఠశాల అవసరాలకు వినియోగంలో ఉన్నదని మరియు ప్రభుత్వ రికార్డుల ప్రకారం పాఠశాలకు చెందినదని నిర్ధారించబడినది.

అయితే, మానవతా దృక్పథంతో ఆమె పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, గ్రామ సభలో 300 చదరపు గజాల ఇంటి స్థలాన్ని వావిలాల గ్రామంలో కేటాయించుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేయబడింది. అయినప్పటికీ, ఆమె ఆ స్థలాన్ని స్వీకరించకుండా, 300 చదరపు గజాల ఇంటి స్థలం తో పాటు డబుల్ బెడ్ రూం ఇల్లు (2 BHK) గృహాన్ని కూడా కేటాయించవలెనని డిమాండ్ చేయుచున్నారు.

ఇదేకాక, తరచు ఆమె పాఠశాల తరగతి గదులకు తాళాలు వేయడం ద్వారా విద్యార్థులు తరగతులకు హాజరు కాకుండా అడ్డంకులు కల్పించడం, పాఠశాల నిర్వహణలో అంతరాయం కలుగజేయడం గమనించబడింది. ఉపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులపై అనుచితమైన మరియు అవమానకరమైన భాషను ఉపయోగించడం జరిగినది. ఈ విధమైన చర్యలు విద్యార్థుల విద్యా హక్కులను ప్రభావితం చేస్తున్నాయి.

స్థానిక విచారణలో, ఈ విషయమై సంబంధిత అధికారులను బెదిరిస్తూ ఒత్తిడికి గురిచేస్తున్నారు. ఆమె కుమారుడు శ్రీ దొంగారి సంతోష్, తండ్రి ఉపేందర్ రావు గారు కూడా ఈ చర్యలకు తన తల్లిని ప్రేరేపిస్తున్నట్లు తెలియవచ్చింది.

ప్రజలకు విజ్ఞప్తి చేయునది ఏమనగా, పాఠశాల ప్రాంగణం విద్యార్థుల ప్రయోజనార్థం మాత్రమే వినియోగించబడవలసినది. ప్రభుత్వ విధానాలు మరియు నిబంధనల ప్రకారం మాత్రమే ఏవైనా కేటాయింపులు చేయబడును.

తహసీల్దార్,
పాలకుర్తి మండలం

ప్రజలకు విజ్ఞప్తి చేయునది ఏమనగా, పాఠశాల ప్రాంగణం విద్యార్థుల ప్రయోజనార్థం మాత్రమే వినియోగించబడవలసినది. ప్రభుత్వ విధానాలు మరియు నిబంధనల ప్రకారం మాత్రమే ఏవైనా కేటాయింపులు చేయబడును అని తహసీల్దార్ కార్యాలమం ఒక ప్రకటన విడుదల చేశారు

# జనగామ ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లాలో 16పరీక్ష కేంద్రాలు
- కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ ఫిబ్రవరి18(డిడి9) వార్త**

జనగామఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని *జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులకు సూచించారు. బుదవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహన పై చేపట్టాల్సిన చర్యల పై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డిసిపి రాజమహేంద్ర నాయక్, ఎసిపి తో కలిసి కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ....ఈ నెల 25వ తేది నుంచి వచ్చే నెల (మార్చి) 16వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం 8605 విద్యార్థులు పరీక్షలు హాజరుకానున్నారు, ఇందులో 4211 ప్రథమ సంవత్సరం, 4394 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని.... ఇందుకు జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు నిర్దేశించిన సమయంలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షలు రాసే విద్యార్థుల కోసం ఈ సారి రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా హాల్ టిక్కెట్ పైన Q R కోడ్ ఏర్పాటు చేశారని...తద్వారా ఆ కోడ్ ను స్కాన్ చేస్తే సంబంధిత పరీక్ష కేంద్రాల వివరాలను (లోకేషన్) తెలుపుతుందన్నారు.

అలాగే పరీక్షల సమయంలో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురైతే , ఒత్తిడిని తట్టుకొని ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేవిధంగా టేలి మానస్ నెం: 14416 కి ఫోన్ చేస్తే నిపుణులు కౌన్సిలింగ్ ల ఇస్తారన్నారు అలాగే విద్యార్థులు సమస్యలను నివృత్తి చేసుకోనుటకు కంట్రోల్ రూమ్ నెం: 9550371371 కి ఫోన్ చేయవచ్చన్నారు. పరీక్షా కేంద్రాల్లో అన్నిసౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అలాగే ముందస్తుగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరీక్ష కేంద్రాల్లోని కల్పించిన వసతులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

పరీక్షలు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, నిరంతరం విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు, అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి, తగినన్ని మందులు నిల్వ పెట్టాలని వైద్య అధికారులకు సూచించారు, అవసరమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్షలు కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులను మూసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, వేసవి దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన త్రాగునీరు సమకూర్చి, కేంద్రాల పరసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు, అలాగే జవాబు పత్రాలను పగడ్బందీగా తీసుకువెళ్లేందుకు పోస్టల్ శాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో వ్యవహరించి, పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు వివిధ ప్రాంతాలనుండి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక ఆర్‌టిసి బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆయన ఆదేశించారు. కొడకండ్ల, పాలకుర్తి, జాఫర్‌ఘడ్, నర్మేట్ట దేవరుప్పల రూట్లలో ఎక్కవ బస్సులు నడపాలని అన్నారు. గత అనుభవాలను దృష్టి పెట్టుకుని పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలని, జాగ్రత్తగా వ్యవహరించాలని, పరీక్షలను విజయవంతం చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులకు సూచించారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద నిబందనల మేరకు 144 సెక్షన్ ఏర్పాటు తో పాటు ప్రశ్న పత్రాలు పరీక్ష కేంద్రాలకు తీసుకొని వెళ్లె సమయంలో బందొబస్తు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి , విధ్యత్, విద్యాశాఖ, మెడికల్, సంబంధిత శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని న్యాయవాదుల ఆందోళనలకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

- యువ న్యాయవాదిపై అనుచిత ప్రవర్తనపై చర్యలు తీసుకోవాలి – డివైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్



**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 18 (డిడి9 వార్త):**

గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా కొనసాగుతున్న నిరసన కార్యక్రమాలకు డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డివైఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి కొంటు సాగర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి న్యాయవాదుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 10వ తేదీన యువ న్యాయవాది మార్కపురి తిలక్ తన వృత్తి విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో సీఐ మరియు ఆయన గన్‌మ్యాన్ దురుసుగా ప్రవర్తించి, చేయి చేసుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. పోలీస్ శాఖకు ఏవైనా ఫిర్యాదులు అందితే, చట్టబద్ధంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని, కానీ ఇలా దౌర్జన్యంగా వ్యవహరిస్తే పోలీసు వ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని డివైఎఫ్ఐ పేర్కొంది. సమాజానికి న్యాయ సేవలందించాలనే ఉద్దేశంతో వృత్తిని ఎంచుకున్న యువ న్యాయవాదులపై ఈ తరహా ప్రవర్తన ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. గతంలోనూ ఇదే అధికారిపై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇటువంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో న్యాయవాదులు చేపట్టే ప్రత్యక్ష పోరాటాలకు యువజన సంఘంగా డివైఎఫ్ఐ కూడా భాగస్వామ్యం అవుతూ నిరసనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# ఆరో కాన్పులో ఆడబిడ్డ.. అండగా నిలిచిన దాతలు

- వాజేడు మండలంలో నిరుపేద బాలింతకు రూ. 10 వేల నిత్యావసరాల పంపిణీ

**వాజేడు, ఫిబ్రవరి 18 డిడి9 వార్త**

మండలంలోని ప్రగళ్లపల్లి గ్రామం (పెనుగోలు కాలనీ)కి చెందిన ఉయిక మల్లేశ్వరి అనే నిరుపేద బాలింతకు పలు స్వచ్ఛంద సంస్థలు, దాతలు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. మల్లేశ్వరి, నాగేశ్వరరావు దంపతులకు గతంలో ఐదుగురు సంతానం కలిగినా, దురదృష్టవశాత్తు వారందరూ మరణించారు. తాజాగా ఆరో కాన్పులో మల్లేశ్వరి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న దాతలు స్పందించారు.

**అమ్మ స్వచ్ఛంద సంస్థ, చేయూత ఫౌండేషన్ చేయూత:**

బాలింత ఆర్థిక స్థితిని గమనించిన 'అమ్మ' స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పీర్ల కృష్ణబాబు, 'చేయూత' ఫౌండేషన్ ప్రతినిధి విజయ్ సూర్య, కొప్పుసూరు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (FBO) సంతోష్ కుమార్, దిల్షాద్ చికెన్ సెంటర్ యజమాని సయ్యద్ బాబు సంయుక్తంగా ముందుకు వచ్చారు. సుమారు ₹10,000 విలువైన నిత్యావసర సరుకులను ఆ కుటుంబానికి అందజేశారు.



మురుమూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ మడకం సుభద్ర, ఉపసర్పంచ్ కుంజ సుజాత ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమన్నారు. ఆరో సంతానంగా జన్మించిన చిన్నారి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొని దాతల ఉదారతను కొనియాడారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు భద్రాచలం బీసీ బాలుర హాస్టల్ విద్యార్థుల ఎంపిక

**భద్రాచలం, ఫిబ్రవరి 18 ( డిడి9 వార్త )**

క్రీడల్లో ప్రతిభ చాటుతూ భద్రాచలం పట్టణానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. స్థానిక ప్రభుత్వ వెనుకబడిన తరగతుల (BC) బాలుర వసతి గృహంలో నివసిస్తున్న జి. రాము, జి. లక్ష్మణ్ అనే ఇద్దరు సోదరులు హ్యాండ్‌బాల్ క్రీడలో తమ సత్తా చాటి, రాష్ట్రస్థాయి 'సీఎం కప్' పోటీలకు అర్హత సాధించారు.

ఈ నెల 19 నుంచి హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. సాధారణ నేపథ్యం నుండి వచ్చి, పట్టుదలతో క్రీడల్లో రాణిస్తున్న ఈ సోదరులను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి (DBCDO) విజయలక్ష్మి, డివిజనల్ అధికారి అపర్ణ, మరియు హాస్టల్ వార్డెన్ టి. అరుణ ప్రత్యేకంగా అభినందించారు. వసతి గృహ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపడం పట్ల స్థానికులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీరు హైదరాబాద్‌లో జరిగే పోటీల్లోనూ విజయం సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని అధికారులు ఆకాంక్షించారు.



# సీఎం కప్ రెండో విడతలో చెన్నూరు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక

**పాలకుర్తి ఫిబ్రవరి 18(డిడి 9 వార్త)**

జనగామ జిల్లాలో నిర్వహించిన సీఎం కప్ రెండో విడతలో చెన్నూరు విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి 20వ తారీకు నుండి ప్రారంభమయ్యే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్కరి రమేష్ రావు గారు ఒక ప్రకటన తెలియజేశారు. కబడ్డీ సీనియర్ విభాగం నుండి మోలుగురు అఖిల, మంచాల అంజలి, ఖోఖో 18 సంవత్సరాల విభాగం నుండి ఊర మహేష్, భూక్య గౌతమ్ మరియు చిలువీరి సాత్విక, పైయాల శృతి ఎంపిక కావడం జరిగింది వీరి ఎంపిక పై పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కోడిశాల అశోక్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ గుప్తా, శోభ, శ్రీహరి, శ్రీష్మ, రాణి ,ప్రతిభ, ఫాతిమా మేరీ, వకుల, వెంకన్న, చైతన్య, వరలక్ష్మి మరియు గ్రామ సర్పంచ్ కారు పోతుల శ్రీనివాస్ గారు గ్రామ వార్డు సభ్యులు విద్యార్థులను అభినందించడం జరిగింది





## రామగుండం మేయర్, డిప్యూటీ మేయర్లకు మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 18 (డిడి9 వార్త):**

రామగుండం నగర మేయర్, డిప్యూటీ మేయర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో కలిసి మహంకాళి స్వామి, పాతపెల్లి ఎల్లయ్య బుధవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్ బాబును కలిశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు నూతనంగా బాధ్యతలు చేపట్టిన మేయర్, డిప్యూటీ మేయర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నగర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ భేటీలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ తో పాటు కార్పొరేటర్లు ముస్తఫా, గట్ల రమేష్, దాసరి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

---



## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సత్తా

- **జేఈఈ మెయిన్స్, వ్యాస రచన, క్విజ్ లలో ఉత్తమ ప్రతిభ**
- **అభినందించిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకబృందం**

**బోనకల్,ఫిబ్రవరి18,(డీడీ9 వార్త):**

జాతీయ సేవా పథకం యువజన ఉత్సవాలలో బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు,కాకతీయ విశ్వవిద్యాలయం కోఆర్డినేటర్ ఈసం నారాయణరావు పర్యవేక్షణలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి జాతీయ సేవా పథకం యువజన ఉత్సవాలు మంగళవారం ఖమ్మంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు పాల్గొని వ్యాస రచన పోటిలో జిల్లా స్థాయిలో జి.దేవి ద్వితీయ బహుమతిని సాధించింది. క్విజ్ పోటీలో సిహెచ్.సాయికుమార్,బి. హేమంత్ కుమార్,ఎన్.వీణ ద్వితీయ బహుమతిని సాధించారు. ఇటీవల జేఈఈ మెయిన్స్ రిజల్ట్స్ లో కళాశాల విద్యార్థి వేమా అరవింద్ కుమార్ 69.24 పర్సంటేజ్ సాధించాడు,ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థిని మెమొంటోతో సత్కరించడం జరిగింది.అరవింద్ మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఈ పర్సంటేజ్ సాధించానని సమయాన్ని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవడం ద్వారా ఈ మార్కులు సాధించినట్లు తెలియజేశాడు,రెండవ సెషన్ కూడా హాజరవుతానని మంచి పర్సంటేజ్ ను పెంచుకొని ఐఐటి సీటు సాధిస్తానని ప్రిన్సిపాల్ కి ప్రామిస్ చేశాడు. విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ లింగమనేని నళిని శ్రీ మాట్లాడుతూ కళాశాలలో చదువుతోపాటు విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ,వ్యక్తిత్వ వికాసాన్ని,నాయకత్వ లక్షణాలను అవలంబించుకుంటూ,క్రమశిక్షణతో చక్కని విద్యార్థులుగా తీర్చిదిద్దటం జాతీయ సేవా పథకం ద్వారానే సాధ్యమవుతుందని తెలియజేశారు,పోటీలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు, జిడ్డు. జోనాథన్ బాబు, అలానే. రాజేంద్ర కుమార్, పంబి. లక్ష్మీకాంతం, దొడ్డ. పద్మావతి, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

---

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు

# రూ.27.03 లక్షల విలువైన చెక్కుల పంపిణీ..

- **అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన.**



**మణుగూరు. ఫిబ్రవరి 18 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలంలోని( ప్రజా భవన్) ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా 27 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 27 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 చొప్పున చెక్కులు అందజేయగా, మొత్తం అంచనా విలువ రూ.27,03,132 (సుమారు రూ.27.03 లక్షలు) కాగా, లబ్ధిదారులు ఎమ్మెల్యే కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎమ్మార్వో అద్దంకి నరేష్, డిటి రామారావు, ఎంపీఓ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు కొలపిన్ని మానస, కృష్ణవేణి, ఎస్.కె రహీం, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, మైనార్టీ అధ్యక్షుడు రహీం భాష, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, పాతూరి వెంకన్న, గణేష్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

# నేటి నుండి రంజాన్ ఉపవాసాలు..

- **తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి......**
- **మహమ్మద్ సర్వర్ అహ్మద్..**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ (దీనిని 'రమదాన్' అని కూడా పిలుస్తారు). ఇస్లాం ఐదు స్తంభాలలో ఉపవాసం (రోజా) ఒకటి. ఈ మాసం యొక్క ప్రత్యేకతలను ఈ క్రింద చూడవచ్చు:

1. పవిత్ర ఖురాన్ అవతరణ

రంజాన్ మాసంలోనే అల్లాహ్ తన సందేశమైన పవిత్ర ఖురాన్ను మహమ్మద్ ప్రవక్త ద్వారా మానవాళికి ప్రసాదించాడని ముస్లింల నమ్మకం. అందుకే ఈ మాసంలో ఖురాన్ పఠనానికి అత్యంత ప్రాముఖ్యత ఉంటుంది.

2. ఉపవాసం (రోజా)

ముస్లింలు సూర్యోదయానికి ముందు (సహర్) నుండి సూర్యాస్తమయం (ఇఫ్తార్) వరకు ఆహార పానీయాలు తీసుకోకుండా కఠిన ఉపవాసం పాటిస్తారు. ఇది కేవలం ఆకలిని భరించడం మాత్రమే కాదు, శరీరంతో పాటు మనస్సును కూడా నియంత్రించుకోవడం.

3. ఆధ్యాత్మిక క్రమశిక్షణ

ఈ నెలలో ముస్లింలు కింది అంశాలపై దృష్టి పెడతారు:

ప్రార్థనలు: ఐదు పూటల నమాజుతో పాటు, రాత్రి వేళల్లో 'తరావీహ్' అనే ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

దానగుణం (జకాత్): తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానంగా ఇవ్వడం ఈ మాసంలో విధిగా భావిస్తారు. దీనివల్ల సమాజంలో పేదరికం తగ్గుతుందని నమ్ముతారు. క్రమశిక్షణ: అబద్ధాలు ఆడటం, ఇతరులను విమర్శించడం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటారు.

4. షబ్‌ఎఖదర్ (లైలతుల్ ఖదర్)

రంజాన్ చివరి పది రోజుల్లో వచ్చే ఒక ప్రత్యేక రాత్రిని 'షబ్‌ఎఖదర్' అంటారు. ఈ ఒక్క రాత్రి చేసే ప్రార్థన వెయ్యి నెలల ప్రార్థనతో సమానమని భావిస్తారు.

5. ఈద్‌ఉల్‌ఫితర్ (రంజాన్ పండుగ)

నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం, ఆకాశంలో నెలవంక కనిపించగానే ఈద్‌ఉల్‌ఫితర్ పండుగను జరుపుకుంటారు. కొత్త బట్టలు ధరించి, ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేసి, 'షీర్ ఖుర్మా' (సేమియా పాయసం) వంటి రుచికరమైన వంటకాలతో పండుగను ఆస్వాదిస్తారు.

> సారాంశం: రంజాన్ అంటే కేవలం ఉపవాసం మాత్రమే కాదు; అది సహనం, క్రమశిక్షణ, దానగుణం మరియు దైవచింతనల కలయిక.

---

# విద్యార్థులకు భోజన ప్లేట్లు,గ్లాసులు పంపిణీ

**బోనకల్,ఫిబ్రవరి18,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులకు,శాంతి నిలయంలోనే మానసిక వికలాంగులకు మండల స్పెషల్ ఆఫీసర్ కడారు విజయభాస్కర్ రెడ్డి మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య బుధవారం స్టీల్ ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు.గత నెల 28వ తేదీన కేజీబీవీ పాఠశాలను మండల స్పెషల్ ఆఫీసర్ కడారి విజయభాస్కర్ రెడ్డి ఎంఈఓతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా వారు విద్యార్థినిలతో మాట్లాడారు.మీకు ఏమనా సమస్యలు ఉంటే తెలపాలని వారి విద్యార్థినులను కోరారు.దీంతో విద్యార్థినిలు తమకు భోజనం చేయటానికి స్టీల్ ప్లేట్లు గ్లాసులు లేవని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మండల స్పెషల్ ఆఫీసర్ స్పందిస్తూ త్వరలోనే మీ సమస్యను పరిష్కారం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఆ హామీ మేరకు విజయ్ భాస్కర్ రెడ్డి దామల పుల్లయ్య భోజనానికి ప్లేట్లు,తాగునీటి కోసం గ్లాసులు విద్యార్థినులకు అందజేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 40 మంది విద్యార్థినులకు స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు.అందులో ముగ్గురు విద్యార్థినులు అనాథలు కాగా, మిగతా 37 మంది విద్యార్థినులు సింగిల్ పేరెంట్ కుటుంబాలకు చెందినవారు.అదే విధంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి పక్కనే ఉన్న శాంతి నిలయంలోనే మానసిక వికలాంగులకు కూడా విజయ్ భాస్కర్ రెడ్డి, దామాల పుల్లయ్య ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా అధికారులూ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉద్దేశంతోటే ప్లేట్లు,గ్లాసులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఇష్టంతో కష్టపడి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఇస్లావత్ సక్కుబాయి, పలువురు ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.





# పోలీసుల్లో నూతనోత్సాహం..
# క్రీడల కోలాహలం



- **ఘనంగా ప్రారంభమైన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్**
- **ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి**
- **33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారుల భాగస్వామ్యం**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఫిబ్రవరి18):::**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2026 శుక్రవారం సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం.రమేష్ క్రీడా జ్యోతిని అందించగా, డీజీపీ దానిని వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని క్రీడాకారులు, అధికారులు కలిసి ఆలపించగా మైదానమంతా రాష్ట్ర స్ఫూర్తితో మారుమోగింది. పోలీస్ లాంఛనాల మధ్య డీజీపీ గన్ ఫైర్ చేసి, గాలిలోకి బెలూన్లు ఎగురవేసి పోటీలకు శ్రీకారం చుట్టారు.

**ఈ సందర్భంగా డీజీపీ డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ..**


ముందుగా కార్యక్రమానికి హాజరైన వారందరినీ అభినందించారు. ఇటీవల రాష్ట్రంలో గ్లోబల్ సమ్మిట్, అంతర్జాతీయ ఫుట్ బాల్ మ్యాచ్‌లు, గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల బందోబస్తు మరియు సమ్మక్కసారక్క జాతర వంటి కీలక బాధ్యతలను పోలీసులు అత్యంత నిబద్ధతతో నిర్వహించారని కొనియాడారు. పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందన్నారు. పోలీసులు వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. క్రీడలు మనలోని నాయకత్వ లక్షణాలను తట్టి లేపడం తో పాటు టీమ్ స్పిరిట్, ఐకమత్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో పథకాలు సాధించడం కంటే కూడా మంచి స్నేహితులను సాధించడం గొప్ప అన్నారు. మహిళా పోలీసుల ప్రాతినిధ్యం ప్రతి విభాగంలోనూ పెరగాలని, ప్రతిభతో పాటు నాయకత్వ లక్షణాలను చాటుకోవాలని సూచించారు. గెలుపోటముల కంటే క్రీడాస్ఫూర్తి, ఐక్యత మరియు పరస్పర గౌరవం ముఖ్యమని, ఇదే స్ఫూర్తిని వృత్తిలోనూ ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

**సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ..**
రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 2,532 మంది క్రీడాకారులు పాల్గొనడం గర్వకారణమని, ఇందులో 300 మంది మహిళా క్రీడాకారులు ఉండటం విశేషమన్నారు. వచ్చే నెల సైబరాబాద్ వేదికగా జరగనున్న "అఖిల భారత పోలీస్ ఫుట్ బాల్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం వహిస్తునాదన్నారు. క్రీడాకారులకు వసతులు కల్పించిన టీజీపీఏ (TGPA) అధికారులకు, మైదానాలు సమకూర్చిన సంస్థలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మొత్తం 31 క్రీడా విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయని, మహిళలకు 14 ఈవెంట్స్ కేటాయించామని తెలిపారు. జాతీయ స్థాయి విజేతలకు గోల్డ్ మెడల్‌కు రూ. 3 లక్షలు, సిల్వర్‌కు రూ. 2 లక్షలు, బ్రాంజ్‌కు రూ. 1 లక్ష నగదుతో పాటు ఇంక్రిమెంట్లు అందజేస్తున్నట్లు వివరించారు.ముఖ్యమంత్రి గారికి క్రీడలపై ఉన్న మక్కువతో మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్ వంటి వారిని నేరుగా డీఎస్పీలుగా నియమించడం శాఖకు గర్వకారణమన్నారు.

స్పోర్ట్స్ ఐజీ డాక్టర్ గజరావు భూపాల్ మాట్లాడుతూ.. అనంతరం అంతర్జాతీయ వేదికలపై రాణించిన పి. కృష్ణారావు, డి. సంజీవ్ కుమార్, గోపాల్ కృష్ణ, ఎం.డి. బాబా, అవెను గోపాల్, ఎస్. జయరాం (అర్జున అవార్డు గ్రహీత), కె. లావణ్యలను పతకాలతో సన్మానించారు. ఈ మీట్‌లో జోగులాంబ, చార్మినార్, యాదాద్రి, బాసర, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి, కాళేశ్వరం జోన్లు, హైదరాబాద్, సైబరాబాద్, వరంగల్, మల్కాజిగిరి కమిషనరేట్లు, TGSPI, TGSPII, ఈగిల్ ఫోర్స్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఇంటెలిజెన్స్, సీఐడీ, ఐటీ & కమ్యూనికేషన్, మినిస్టీరియల్ స్టాఫ్ మరియు TGPA విభాగాలు పాల్గొన్నాయన్నారు.

అనంతరం డీజీపీ గారు వాలీబాల్ మ్యాచ్‌ను వీక్షించి, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు. ప్రత్యేక ఆకర్షణగా పోలీస్ ఎక్స్‌పో.. ఈ క్రీడా పోటీలను పురస్కరించుకొని పోలీస్ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ లో భాగంగా సైబరాబాద్ కమీషనరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎక్స్ పో ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ సతీమణి శ్రీమతి హేమ శివధర్ రెడ్డి ప్రారంభించారు.పోలీసులకు ఉపయోగపడే..ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహారం,శారీరక వ్యాయామ, క్రీడా పరికరాలు,వివిధ ఉత్పత్తుల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన పట్ల పోలీస్ సిబ్బంది, క్రీడాభిమానులు,సందర్శకులు విశేష ఆసక్తి కనబరుస్తున్నారు. జైళ్ల శాఖ ఏర్పాటు చేసిన ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఖైదీలు ఏర్పాటు చేసిన డోర్ మ్యాట్ లు, ఫ్లోర్ క్లీనర్ లు, టవల్స్, బెడ్ షీట్లు, కలపతో తయారు చేసిన హస్తకళాకృతులు, నిత్యజీవితంలో రోజువారీ ఉపయోగించే వస్తువులు కుర్చీలు, మొబైల్ స్టాండ్లు, మహిళా ఖైదీలు తయారుచేసిన సరికొత్త డిజైన్ గాజులు, బ్యాగులు తదితర వస్తువులు స్టాల్లో కొలువయ్యాయి. అలాగే ట్రాఫిక్ స్టాల్లో అదునాతన సాంకేతిక పరికరాలు, స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రోబో ఆకట్టుకుంటున్నాయి. ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసిన వివిధ డ్రగ్ టెస్టింగ్ కిట్లు, ఇతర పరికరాలు ప్రదర్శించారు. పోలీసుల ఆరోగ్య సంరక్షణ కోసం మిల్లెట్స్, తృణ ధాన్యాలు, ఆర్గానిక్ ఉత్పత్తులకు స్థానం కల్పించారు. వ్యాయామానికి సంబంధించి డెకత్లాన్ సంస్థ వ్యాయామం, క్రీడా పరికరాలు, సైకిళ్లు ప్రదర్శించారు. ప్రభుత్వ నేచర్ క్యూర్ ఆసుపత్రి స్టాల్, కళ్ల కు సంబంధించిన స్టాల్, తెలంగాణ సంప్రదాయ పిండి వంటకాల స్టాల్ కొలువుదీరాయి. చిన్నారుల కోసం వివిధ ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. ఈ శనివారం వరకూ ఈ ప్రదర్శన కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో సౌమ్య మిశ్రా, డైరెక్టర్ జనరల్ జైళ్లు మరియు కరెక్షన్స్ సర్వీసెస్, విక్రమ్ సింగ్ మాన్, డిజి అగ్నిమాపక శాఖ,మహేశ్ మురళీధర్ భగవత్, ఏడిజిపి లా అండ్ ఆర్డర్; డాక్టర్ అనిల్ కుమార్, ఏడిజిపి ఆపరేషన్స్ గ్రే హౌండ్స్ అండ్ ఆక్టోపస్,విజయ్ కుమార్, ఏడిజిపి ఇంటెలిజెన్స్,వీబీ కమలాసన్ రెడ్డి, ఓఎస్డీ, ఐఎస్ డబ్ల్యూ; డాక్టర్ గజరావు భూపాల్, పీ& ఎల్, స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ ఐజీ; ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఐజీ మల్టీ జోన్ సుమతి, తెలంగాణ ఇంటెలిజెన్స్ ఐజీ ఆవుల రమేశ్ రెడ్డి, త్రిపుర ఐజీ; సైబరాబాద్ డిసిపిలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# డివిజన్లలో మెరుగైన మునిసిపల్ సేవలు అందించాలి: అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ

- **కార్పొరేటర్ల సూచనలతో సమస్యల పరిష్కారానికి చర్యలు – పన్నుల వసూళ్లు, పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి**

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 18 (డిడి9 వార్త):**

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో కార్పొరేటర్లతో సమన్వయం పెంచుకొని డివిజన్లలో ప్రజలకు మరింత మెరుగైన మునిసిపల్ సేవలు అందించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ వార్డు అధికారులకు, సిబ్బందికి సూచించారు.

బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కార్పొరేటర్లు దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరి కొద్ది రోజులే గడువు ఉన్నందున ఆస్తి పన్ను, నల్లా బిల్లు, ట్రేడ్ లైసెన్స్ రుసుముల బకాయిల వసూళ్లలో వేగం పెంచాలని సూచించారు.

అమృతం యాప్‌లో వివరాల నమోదు, ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, మెప్మా ఎస్ఎల్ఎఫ్‌ల ఎన్నికలు సకాలంలో పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శాంతి స్వరూప్, షాభాజ్ తదితరులు పాల్గొన్నారు.



## బస్సు షెల్టర్ వద్దే బస్సులు ఆగాలి – పస్రా ఎస్ఐ తాజుద్దీన్

**గోవిందరావుపేట, ఫిబ్రవరి 18(డి డి 9వార్త)**




ప్రయాణికుల సౌకర్యం దృష్ట్యా పస్రా చౌరస్తాలో అస్తవ్యస్తంగా బస్సులు ఆగకుండా, క్రమబద్ధంగా బస్సు షెల్టర్‌ల వద్దే ఆగేలా చర్యలు ప్రారంభించారు ఎస్ఐ తాజుద్దీన్.

ఇటీవలి కాలంలో పస్రా చౌరస్తా వద్ద ఎక్కడ పడితే అక్కడ బస్సులు ఆగడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో పాటు, ప్రయాణికులు రోడ్డు మధ్యలో నిలబడి ఎక్కడం-దిగడం వల్ల ప్రమాదాల అవకాశాలు పెరిగాయి. ఈ పరిస్థితిని గమనించిన ఎస్ఐ తాజుద్దీన్ ప్రత్యేక దృష్టి సారించారు.

"ప్రభుత్వం నిర్మించిన బస్సు షెల్టర్‌లు ఖాళీగా ఉండటం, ప్రయాణికులు ఎండలో, వర్షంలో ఇబ్బందులు పడటం సరికాదు. ఇకపై బస్సులు తప్పనిసరిగా షెల్టర్‌ల దగ్గరే ఆగాలి" అని ఎస్ఐ స్పష్టం చేసినట్లు సమాచారం.

పోలీసులు డ్రైవర్లు, కండక్టర్లకు అవగాహన కల్పిస్తూ చౌరస్తాలో అనవసరంగా బస్సులు ఆపవద్దని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రయాణికుల స్పందన:

"ఇప్పటివరకు రోడ్డు మధ్యలో నిలబడి బస్సు కోసం ఎదురుచూడాల్సి వచ్చేది. ఇప్పుడు షెల్టర్ దగ్గరే బస్సులు ఆగితే మాకు చాలా సౌకర్యంగా ఉంటుంది" అని పలువురు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ చర్యలతో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు, ప్రయాణికుల భద్రత కూడా మెరుగుపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం..

**మణుగూరు. ఫిబ్రవరి 18 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని విప్పల సింగారం గ్రామ పంచాయతీలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని లబ్ధిదారుని కొత్త ఇల్లును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎస్.కే పర్వీన్ (భర్త: ఎలీషా) కు ఇల్లు అందించిన సందర్భంగా ఎమ్మెల్యే గారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు గృహ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలు సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు హౌసింగ్ డీఈ సవైరాం, ఏఈ సంతోష్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, విప్పలసింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, ఉపసర్పంచ్ గోరంట్ల కనకయ్య, కూనవరం సర్పంచ్ ఏనిక శ్వేత, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనార్టీ అధ్యక్షులు రహీం భాషా, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, పోలమూరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

